## ఆమ్లాలు, క్షారాలు - లవణాలు

1. లిట్మస్, రెడ్ క్యాబేజీ రసం, పసుపు నీరు, రంగు పుష్పాల ఆకర్షక పత్రాల రసాలు, వెనీలా ఎసెన్స్, లవంగనూనెలు ............................ సూచికలకు ఉదాహరణలు.
2. ఆమ్లాలు మిథైల్ ఆరెంజ్‌ను .................... గా మారుస్తాయి. ఫినాఫ్తలీన్‌ను ........................ కలిగించవు.
3. క్షారాలు మిథైల్ ఆరెంజ్‌ను .................... గా మారుస్తాయి. ఫినాఫ్తలీన్‌ను ........................ గా మారుస్తాయి.
4. తటస్థీకరణ చర్యలో క్రియాజనకాలు ..................................
5. లోహాలతో ఆమ్లాల చర్యలో వెలువడే వాయువు ........................
6. సోడియం హైడ్రాక్సైడ్‌తో లోహాల చర్యలో వెలువడే వాయువు ........................
7. ఆమ్లాలతో లోహ కార్బొనేట్లు లేదా లోహ హైడ్రోజన్ కార్బొనేట్లు చర్య జరిపినపుడు వెలువడే వాయువు ........................
8. లోహ ఆక్సైడ్‌లతో ఆమ్లాల చర్య మరియు అలోహ ఆక్సైడ్‌లతో క్షారాల చర్య ........................ చర్యను పోలి ఉంటుంది.
9. ఆమ్ల, క్షార ద్రావణాలలో విద్యుత్‌ప్రవాహానికి కారణం ........................, ..........................
10. నీటి సమక్షంలో ఆమ్లం వియోగం చెందినపుడు ఏర్పడే అయాన్లు ....................., ....................
11. నీటి సమక్షంలో క్షారం వియోగం చెందినపుడు ఏర్పడే అయాన్లు ....................., ....................
12. ఆమ్లాన్ని విలీనం చేయడానికి సరైన పద్ధతి .......................................................................... కలపడం
13. బలమైన ఆమ్లం ........................, బలహీనమైన ఆమ్లం ..............................
14. బలమైన క్షారం ..........................., బలహీనమైన క్షారం ..............................
15. ఆమ్లాన్ని లేదా క్షారాన్ని నీటికి కలపడం వల్ల ప్రమాణ పరిమాణంలో ............... గాఢత తగ్గుతుంది.
16. వర్షపు నీటి pH విలువ .......... కంటే తక్కువైతే దానిని ఆమ్లవర్షం అంటాం.
17. నోటిలో pH విలువ ............. కంటే తక్కువైతే ........................ ప్రారంభమౌతుంది.
18. సాధారణంగా వాడే యాంటాసిడ్ ......................................... (.........................................)
19. పొలంలోని మట్టి pH విలువ మరీ తక్కువైతే రైతులు ............................................ కలుపుతారు.
20. తేనెటీగ కుట్టినపుడు వాడే క్షారం ........................
21. దూలగొండి ముల్లు గుచ్చుకున్నపుడు ........................ ఆకులతో రుద్దితే ఉపశమనం కలుగుతుంది.
22. క్లోరో ఆల్కలీ రసాయన చర్య సమీకరణం: ..........................................................................................
23. సోడియం హైడ్రాక్సైడ్, బ్లీచింగ్ పౌడర్ వంటి పదార్థాల తయారీకి ఉపయోగించే ముడిపదార్థం ............................
24. బేకింగ్‌సోడా రసాయన నామం ......................... , రసాయన సాంకేతికం ...................................
25. యాంటాసిడ్‌లలో ముఖ్య అనుఘటకంగా వాడే పదార్థం ........................
26. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రసాయన సాంకేతికం ..................................
27. ఒక లవణం యొక్క ఫార్ములా యూనిట్‌లో గల నిర్దిష్ట అణువులను ................ అంటాం.
28. ఆర్ద్ర కాపర్ సల్ఫేట్ రసాయన ఫార్ములా ..........................
29. వాషింగ్ సోడాలో ఉండే నీటి అణువుల సంఖ్య ....................
30. విరిగిన ఎముకలను తిరిగి సక్రమంగా అతికించడానికి వేసే కట్టులో డాక్టర్లు ఉపయోగించే పదార్థం ..................